## భవాని మాత ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న సాయిప్రసాద్

షాద్‌నగర్, జూన్ 4, (ప్రభాతవార్త): ఎలికట్టలోని భవానిమాత ఆలయంలో నూతనంగా గెలిచిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మంగళవారం పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు నవీన్‌రెడ్డికి ఆశీర్వ దించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ, కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఎమ్మెల్సీగా గెలిచిన నవీన్‌రెడ్డి మొట్టమొదటి సారి ఎలికట్టకు రావడంతో మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ వెంట సీనియర్ నాయకుడు బెండి శ్రీనివాస్‌రెడ్డి, ఎలికట్ట మాజీ సర్పంచ్ సాయిప్రసాద్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## ఏయూ అగ్రికల్చర్ విద్యార్థిని అదృశ్యం

ఘట్‌కేసర్, జూన్ 4, (ప్రభాతవార్త): కళాశాలకు వెళ్లిన ఓ విద్యార్థిని కనిపించకుండా పోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఉప్పల్ విజయపురికాలనీకి చెందిన దాసోజు ప్రవీణ్‌కుమార్ కూతురు సంజన (18) ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లోని అనురాగ్ వ్యవసాయ యూనివర్సిటీలో అగ్రికల్చర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈనెల 3న సంజన ఉదయం 8 గంటలకు ఉప్పల్‌లో కళాశాల బస్సు ఎక్కి వెళ్లింది. సాయంత్రం 5 గంటలకు కళాశాల అయిపోయినంక అదే కళాశాల బస్సు ఎక్కి ఉప్పల్‌కు బయలు దేరింది. సంజన ఇంటికి రాకపోవడంతో తల్లి దాసోజు భవాని యూనివర్సిటీ వద్దకు వచ్చి విచారించగా సంజన ఉదయం 10 గంటల కు కళాశాలకు వచ్చిందని తిరిగి సాయంత్రం 5 గంటలకు బస్సు ఎక్కి వెళ్లిపోయిందని తెలిపారు. దీంతో తల్లి భవాని సంజనకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు. ఆమె కోసం అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో భవాని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్‌ఐ రామునాయక్ తెలిపారు.

# స్థానికుడికే పట్టం కట్టిన చేవెళ్ల జనం

### బిజెపి అభ్యర్థి కొండా ఘన విజయం
### సిట్టింగ్ ఎంపి రంజిత్ పరాజయం
### గట్టి పోటీ ఇవ్వలేని బిఆర్ఎస్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** చేవెళ్ల జనం స్థానికుడైన బీజేపీ పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి పట్టం కట్టారు. సమీప బీఆర్ ఎస్ సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డిపై 1.60 లక్షల ఓట్ల భారీ మెజారిటీతో కొండా (7,68,157 ఓట్లు) ఘనవిజయం సాధించారు. రెండు రౌండ్ల మినహా యి మిగిలిన రౌండ్ల ఓట్ల లెక్కింపులో కొండా విశ్వేశ్వ రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిపై ఆధిక్యత ప్రదర్శించారు. కౌంటింగ్ జరుగుతుండగానే తన ఓటమిని అంగీకరించి రంజిత్ హాలు నుంచి వెళ్లిపోయారు. కుటుంబ నేపథ్యం, స్థానికత, నిజా యితీ, ముక్కుసూటితనం, సింపతీ తదితర అంశా లు ఆయన విజయానికి అనుకూలంగా మారాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గడచిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి గెలుపొందిన రంజిత్‌రెడ్డి ఇటీవల



ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ చేతుల మీదుగా గెలుపొందినట్లు సర్టిఫికెట్‌ను అందుకున్న కొండా

ప్రభుత్వం మారగానే కాంగ్రెస్‌లో చేరడమే ఆయన చేసిన పొరపాటని అంటున్నారు. ఈ ఎన్నికల్లో రంజిత్‌కు 6,02,696 ఓట్లు పోలైనాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 1.65 లక్షల ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. మే 13న జరిగిన పార్లమెంటు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గంలో చేవెళ్ల, రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, తాండూరు, పరిగి, వికారాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గాలు ఉన్నాయి. మొత్తం 29,38,370 మంది ఓటర్లున్న చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో 16,57,107 (56.50 శాతం) ఓట్లు పోలైనాయి. కొండా విజయం వెనక అనేక సానుకూల అంశాలు ఉన్నాయని చెబుతున్నారు. ప్రధాని మోడీ ఛరిస్మా, అయోధ్య రామాలయం, శ్రీరాముడి అక్షింతలు, ప్రసాదం పంపిణీ వంటి కార్యక్రమాలతో ఓ వర్గం ప్రజల్లోకి వెళ్లగలిగారు. ఇంకా అభ్యర్థిగా డిక్లేర్ కాకుండానే కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రెండు రౌండ్లు గ్రామా లను చుట్టేశారు. ఇక్కడ రంజితరెడ్డి అసెంబ్లీ ఎన్ని కల నుంచి పార్లమెంటు ఎన్నికల వరకు రాజకీ యాలతో సతమతమవుతున్న తరుణంలో కొండా ప్రజల్లోకి వెళ్లగలిగారు. ఆయన సతీమణి సంగీతా రెడ్డి వెన్నంటి ఉంటూ తన వంతు పాత్ర పోషిం చారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నా రెడ్డి మేనమామ కొండా వెంకటరంగారెడ్డి మనవడైన కొండా విశ్వేశ్వరరెడ్డి 2014 ఎన్నికల్లో రాజకీయ ప్రవేశం చేసి తొలి ప్రయతంలోనే టీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఎన్నికల కంటే ముందు తెలంగాణ ఉద్యమానికి విశ్వేశ్వరరెడ్డి ఎంతగానే కృషి చేశారు. ఆర్థికపరమైన అంశాలలో తోడ్పాటునందించారు. ని జాయితీ గల ఎంపీగా సేవలు అందించారు. రియల్ భూదందాలకు, కబ్జాలకు ఆయన చాలా దూరంగా ఉన్నారు. తప్పు చేసిన వారికి ఆశ్రయం ఇవ్వలేదు. ముక్కుసూటిగా వ్యవహరించే కొండాను కేసీఆర్, కేటీఆర్ క్రమంగా దూరం చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌లో చేరి ఎంపీగా పోటీ చేసి విశ్వే శ్వర్ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. వరంగల్ జిల్లాకు చెందిన గడ్డం రంజిత్‌రెడ్డిని బరిలో దించిన కేసీఆర్ సఫలీకృతులైనారు. క్రమంగా కాంగ్రెస్ విధా నాల పట్ల విముఖత వ్యక్తం చేసిన కొండా రెండేళ్ల క్రితం బీజేపీలో చేరారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలుపొందారు. ఎన్నికల కంటే ముందే రంజి త్‌రెడ్డిపై సోషల్ మీడియాలో అనేక ఆరోపణలు, కుంభకోణాలు ఉన్నాయంటూ ప్రచారం చేశారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా పలుమార్లు ఆయ నపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. రం జిత్‌రెడ్డి కూడా పరస్పర ఆరోపణలు గుప్పించారు. ఇలాంటి తరుణంలో వెంటనే రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఎంపీ టిక్కెట్ పొందడం ప్రజల్లో మైనస్ పాయింట్‌గా మారిందని అంటు న్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు కేవలం ఒక వర్గం నేతల ఇండ్ల లో జరుపుతున్నారనే ప్రచారం మరో వర్గం ప్రజల ను ఏకతాటిపై నిలబడేలా చేసింది. గడచిన మూడు న్నర దశాబ్దాలుగా చూస్తుంటే అభ్యర్థులెవరైనా పార్ల మెంటు ఎన్నికల్లో బీజేపీ వైపు యువత ఆకర్శితుల వుతున్నారు. ఈసారి యువత, విద్యావంతులు, నిరుద్యోగులు, ఎక్కువశా తం ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు బీజేపీకి అనుకూలంగా ఉన్నట్లు ఓటింగ్ సరళిని బట్టి అర్థమైంది.

### కొంప ముంచిన చేరికలు

రంజిత్‌రెడ్డి పార్టీ మారగానే జిల్లా వ్యాప్తంగా బీఆర్ ఎస్ నేతలు చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. వారి వల్ల ఎలాంట ప్రయోజనం ఉండదని పలువురు సీని యర్ కాంగ్రెస్ నేతలు సూచించినా అధిష్టానం పెడచెవిన పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి విశ్వ ప్రయత్నాలు చేసిన వ్యక్తు లే ఇప్పుడు కాంగ్రెస్‌లోకి రావడాన్ని జీర్ణించుకో లేకపోయారు. అంతే కాకుండా ఇతర పార్టీ నేతలను కాంగ్రెస్‌లో చేర్చుకోలేమని మాట ఇచ్చిన పలువురు ఎమ్మెల్యేలు క్రమంగా మాట తప్పడంతో సీనియర్ కాంగ్రెస్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొం ది. క్రమంగా పార్టీలో కుమ్ములాటలు మొదలైనాయి. కేవలం మూడు నెలల్లోనే కాంగ్రెస్‌లో ఇలాంటి పరిస్థితి నెలకొనడం గమనార్హం. ఈ ఎన్నికల్లో సొంత పార్టీ నేతలే రంజిత్‌రెడ్డిని ఓడించారనే ప్రచారం జరుగు తోంది. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన పలువురు లీడర్లు కాంగ్రెస్‌లో చేరి రంజిత్‌కు వ్యతిరేక ఓటు వేయించారనే విమర్శలు వస్తున్నాయి. తమ గ్రామా ల్లో భారీ ఆధిక్యత తెస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికిన నేతలు నేటి ఫలితాల తర్వాత జాడ లేకుం డా పోయారు. మరోవైపు గతంలో జిల్లాను శాసిం చిన బడా లీడర్లు కూడా రంజిత్ ఓటమికి పావులు కదిపారని సొంత పార్టీ నేతలు వాపోతున్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బిజెపి అభ్యర్థుల ఘన విజయం

**మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ 3,91,475 ఓట్ల మెజార్టీతో గెలుపు**
**చేవెళ్ల పార్లమెంట్‌లో కొండ విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం**



మల్కాజ్‌రిగి ఎంపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపొందినట్లు సర్టిఫికెట్‌ను అందుకున్న దృశ్యం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగిన పార్లమెం ట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అత్యధిక మెజార్టీ తో గెలుపొందడంతో పాటు మూడవసారి ఎండిఎ కూటమి తిరిగి అధికారంలోకి రానుండడంతో మోడీ ప్రధాన మంత్రి గా మూడోసారి కొనసా గనుండడంతో జిల్లా వ్యాప్తంగా పట్ట ణాలు, గ్రామాలు, మున్సిపాలిటీలు, నియోజకవర్గ కేంద్రాలు, గిరిజన సంఘాల్లో బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అనుబంధ సంస్థల ప్రతినిధులు అనందోత్స వాలను వ్యక్తం చేస్తూ టపాసులు ప్రధాన కూడల్లో పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో చేవెళ్ల పార్లమెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో తమ సమీప కాంగ్రెస్ అభ్యర్థులపై విజయం సాధించారు. ఈ రెండు పార్లమెంట్ సెగ్మెంట్లలో ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి కూడా బిజెపి అభ్యర్థులు ప్రతి రౌండ్లలో ముందంజలో కొనసాగుతూ వచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తమ సమీప కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై లక్ష79వేల201 ఓట్లతో విజయం సాధించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మొత్తం ఓట్లు 6లక్షల30వేల385 వచ్చాయి. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థికి మొత్తం ఓట్లు లక్ష77వేల420ఓట్లు వచ్చాయి. అదేవిధంగా మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్‌లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తమ సమీప ప్రత్యర్థి అయిన పట్నం సునితారెడ్డిపై గెలుపొందారు.

### మేడ్చల్ జిల్లా పరిధిలోని..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి ఎంపిగా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. మల్కాజ్‌గిరి ఎంపిగా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 3,91,475ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియో జకవర్గం అతిపెద్దది కావటం, బిజెపి నుంచి భారీ మెజార్టీ తో ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపొంది రికార్డు సృష్టిం చారు. మొదటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ 21వ రౌండ్ వరకు కూడ బిజెపి ఆధిక్యత సాధిస్తూ ఈటల రాజేందర్ రాణించారు. ప్రతి రౌండ్‌లోనూ మొదటి స్థానంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, రెండవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డి, మూడవ స్థానంలో బిఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ప్రతి రౌండ్‌లోనూ ఆయా స్థాయిలో అభ్యర్థులు నిలిచారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని బోగారంలో హోళీ మేరి కళాశా లలో మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల కౌంటింగ్ (ఓట్ల లెక్కిం పు) జరిగింది. ఉదయం 8గంటలకు పోస్టల్ ఓట్ల లెక్కింపు, అదే విధంగ ఈవిఎంల ఓట్ల లెక్కింపు కొనసాగింది. మల్కా జ్‌గిరి ఎంపి నియోజకవర్గంలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్‌బినగర్, కంటో న్మెంట్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరిగింది. ఓట్ల లెక్కింపు నియోజకవర్గాల వారీగ కొనసాగినప్పటికీ మల్కా జ్‌గిరి ఎంపి ఓట్ల లెక్కింపు 21 రౌండ్స్‌గా ఈవిఎంల ఓట్ల లెక్కింపు కొనసాగింది. ప్రత్యేకంగ పోస్టల్ ఓట్ల లెక్కింపు కొనసాగించారు. మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల ఓట్ల లెక్కిం పులు రౌండ్ వారిగ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థు లకు ఈవిఎంల ద్వారా లభించిన ఓట్ల వివరాలు వరుసగ ఇలా ఉన్నాయి. మొదటి రౌండ్‌లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 51,438ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమ హేందర్‌రెడ్డికి 32,892ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి 17,697ఓట్లు లభించాయి. 2వ రౌండ్‌లో బిజెపికి 1,01,982ఓట్లు, కాంగ్రెస్‌కు 62,197ఓట్లు, బిఆర్ ఎస్‌కు 33,097ఓట్లు, 3వ రౌండ్‌లో బిజెపికి 1,53,38 4ఓట్లు, కాంగ్రెస్‌కు 90,641ఓట్లు, బిఆర్ఎస్‌కు 46,102 ఓట్లు, 4వ రౌండ్‌లో బిజెపికి 2,02,101ఓట్లు, కాంగ్రెస్‌కు 1,19,388ఓట్లు, బిఆర్ఎస్‌కు 61,648ఓట్లు, 5రౌండ్‌లో బిజెపికి 2,49,962ఓట్లు, కాంగ్రెస్‌కు 1,50,017ఓట్లు, బిఆర్ఎస్‌కు 76,726ఓట్లు, 6రౌండ్‌లో బిజెపికి 2,97,160ఓట్లు, కాంగ్రెస్‌కు 1,79,597ఓట్లు, బిఆర్ఎ స్‌కు 90,795ఓట్లు,7వ రౌండ్‌లో బిజెపికి 3,44,283ఓట్లు, కాంగ్రెస్‌కు 2,10,500ఓట్లు, బిఆర్ ఎస్‌కు 1,05,206ఓట్లు, 8వ రౌండ్‌లో బిజెపికి 3,92, 533ఓట్లు, కాంగ్రెస్‌కు 2,41,722ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,22,584ఓట్లు, 9వ రౌండ్‌లో బిజెపికి 4,40, 649ఓట్లు, కాంగ్రెస్‌కు 2,66,893ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,36,203ఓట్లు, 10వ రౌండ్‌లో బిజెపికి 4,89,375 ఓట్లు, కాంగ్రెస్‌కు 2,95,856ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,50, 857ఓట్లు, 11వ రౌండ్‌లో బిజెపికి 5,31,856ఓట్లు, కాంగ్రెస్‌కు 3,27,080ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,65,337 ఓట్లు, 12వ రౌండ్‌లో బిజెపికి 5,74,232ఓట్లు, కాంగ్రెస్ కు 3,56,447ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,77,689ఓట్లు, 13వరౌండ్‌లో బిజెపికి 6,17,670ఓట్లు, కాంగ్రెస్‌కు 3,91,446ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,92,717ఓట్లు, 14వ రౌండ్‌లో బిజెపికి 6,59,174ఓట్లు, కాంగ్రెస్‌కు 4,26, 115ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,06,579ఓట్లు, 15వ రౌండ్‌లో బిజెపికి 7,09,371ఓట్లు, కాంగ్రెస్‌కు 4,57,520ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,21,618ఓట్లు, 16వ రౌండ్‌లో బిజెపికి 7,61,675ఓట్లు, కాంగ్రెస్‌కు 4,82,070ఓట్లు, బిఆర్ఎ స్‌కు 2,34,839ఓట్లు, 17వ రౌండ్‌లో బిజెపికి 8,12, 894 ఓట్లు, కాంగ్రెస్‌కు 5,06,592ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,48,073ఓట్లు, 18వ రౌండ్‌లో బిజెపికి 8,57,874 ఓట్లు, కాంగ్రెస్‌కు 5,28,871ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,60, 699ఓట్లు, 19వ రౌండ్‌లో బిజెపికి 9,04,454ఓట్లు, కాంగ్రెస్‌కు 5,50,997ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,73,779 ఓట్లు, 20వ రౌండ్‌లో బిజెపికి 9,45,655ఓట్లు, కాంగ్రెస్‌కు 5,73,639ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,86,755 ఓట్లు, 21వ రౌండ్‌లో బిజెపికి 9,77,757ఓట్లు, కాంగ్రెస్‌కు 5,91,499ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,97,636 ఓట్లు లభించాయి. 21రౌండ్లలో మాత్రం ఈటల రాజేందర్ 3,86,258ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే పోస్టల్ ఓట్ల లెక్కింపు తరువాత ఆ ఓట్లు కలిపి మొత్తం ఓట్లు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 9,91,042ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డికి 5,99,567ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి 3,00,486ఓట్లు లభించాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 3,91,475 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డిపై ఈటల రాజేందర్ గెలుపొందారు. తరువాత మల్కాజ్‌గిరి ఎంపిగా గెలుపొం దిన బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా గెలుపొందిన సర్టిఫికెట్‌ను అందుకున్నారు. దీనిలో నూతన ఎంపి ఈటల రాజేందర్‌తో పాటు జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు సుదర్శన్‌రెడ్డి,బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపిపి బి.చంద్రశే ఖర్‌యాదవ్,పలువురు నాయకులు ఉన్నారు.



మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించటంతో కౌంటింగ్ కేంద్రం వద్ద బిజెపి శ్రేణుల సంబరాలు

# చేవెళ్లలో ఎగిరిన కాషాయం జెండా..

**చేవెళ్ల పార్లమెంట్‌లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం**
**కాంగ్రెస్ అభ్యర్థి రంజీత్‌రెడ్డిపై 1,67,778 ఓట్ల అధిక్యం**

**చేవెళ్ల జూన్ 4, ప్రభాతవార్త**

చేవెళ్ల గడ్డ మీద కాశయా జెండా ఎగిరింది. చేవెళ్ల పార్లమెం ట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజీత్‌రెడ్డిపై బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి 1,67,778 ఓట్ల అధిక్యంతో విజయం సాధించారు. మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మెజార్టి పెరుతూనే ఉంది. బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానే శ్వర్‌కు 1,77,420 ఓట్లు, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డికి 7,98,163ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజీత్‌రెడ్డికి 6,13,385ఓట్లను పోందారు. మొదటి రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 818, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 3778, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3214 ఓట్లు వచ్చాయి. రెండవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 909, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4012, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 2644 ఓట్లు వచ్చాయి. మూడవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1167, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 3251, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3363 ఓట్లు వచ్చాయి. నాలుగవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 768, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 5187, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3188 ఓట్లు వచ్చాయి. ఐదవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 450, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 5064, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3199 ఓట్లు వచ్చాయి. ఆరవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1286, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 5286, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3017 ఓట్లు వచ్చాయి. ఏడవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1003, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 5306, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3615 ఓట్లు వచ్చాయి. ఎనిమిదవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1370, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4721, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3213 ఓట్లు వచ్చాయి. తొమ్మిదవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1049, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4328, కాంగ్రెస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3019 ఓట్లు వచ్చాయి. పదవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1015, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 5203, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3893 ఓట్లు వచ్చాయి. పదకొండవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1435, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 5405, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డి కి 3592 ఓట్లు వచ్చాయి. పన్నెండవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 775, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 3945, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీ త్‌రెడ్డికి 3845 ఓట్లు వచ్చాయి. పదమూడవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 1090, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 3852, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 2921 ఓట్లు వచ్చాయి. పద్నాలుగవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1293, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 3484, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3140 ఓట్లు వచ్చాయి. పదిహెనవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వ ర్‌కు 1196, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4626, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 2896 ఓట్లు వచ్చా యి. పదహారవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 717, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4102, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 2885 ఓట్లు వచ్చాయి. పదిహెడవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1116, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4636, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3531 ఓట్లు వచ్చాయి.పద్దెనిమిదవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 614, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4174, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3866 ఓట్లు వచ్చాయి.పంతోమ్మిదివ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 800, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 3961, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3691 ఓట్లు వచ్చాయి. ఇరవైవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞా నేశ్వర్‌కు 1316, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 4362, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 4030 ఓట్లు వచ్చాయి. ఇరవై ఒకటవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 877, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డికి 4403, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3721 ఓట్లు వచ్చాయి.ఇరవై రెండవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 346, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 1322, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రె డ్డికి 1198 ఓట్లు వచ్చాయి. ఇరవై మూడవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1600, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 5011, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 3372 ఓట్లు వచ్చాయి.ఇరవై నాలుగవ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 120, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 354, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 476 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1428, బిజెపి అభ్యర్థికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 11365, కాంగ్రేస్ అభ్యర్థికి గడ్డం రంజీత్‌రెడ్డికి 6124 ఓట్లు వచ్చాయి.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ది రంజీత్‌రెడ్డికి 71678 ఓట్లు, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 93778 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 21410 ఓట్లు వచ్చాయి. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ది రంజీత్‌రెడ్డికి 11175 ఓట్లు, బిజెపి అభ్యర్ది కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డికి 149527 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 37215 ఓట్లు వచ్చాయి.పరిగి నియోజ కవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ది రంజీత్‌రెడ్డికి 71785 ఓట్లు, బిజెపి అభ్యర్ది కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 73788 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 23151 ఓట్లు వచ్చాయి.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ది రంజీత్‌రెడ్డికి 133346 ఓట్లు, బిజెపి అభ్యర్ది కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 141779 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 26024 ఓట్లు వచ్చాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ది రంజీత్‌రెడ్డికి 104353 ఓట్లు, బిజెపి అభ్యర్ది కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 178044 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 42649 ఓట్లు వచ్చాయి.తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ది రంజీత్‌రెడ్డికి 69664 ఓట్లు, బిజెపి అభ్యర్ది కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 77555 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 10996 ఓట్లు వచ్చాయి.వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ది రంజీత్‌రెడ్డికి 73993 ఓట్లు, బిజెపి అభ్యర్ది కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 67408 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని జ్ఞానేశ్వర్‌కు 13886 ఓట్లు వచ్చాయి.






చేవెళ్ల ఎంపిగా విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక్

### రాజేందర్ విజయంతో బిజెపి శ్రేణుల సంబరాలు

**ఘట్‌కేసర్, జూన్ 4, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి ఎంపీగా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో విజయం సాధిం చడంతో ఘట్‌కేసర్, ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో మంగళ వారం సాయంత్రం బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరా లు నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఓటర్లు మాజీ మంత్రి–ఉద్యమ నేత ఈటల రాజేందర్ అనుకూలంగా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపించారని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండ్ల రామతీర్థ, నాయకులు సగ్గు మోహన్‌రావు, చుక్కల రవిశంకర్, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, బండ్లగూడెం కిషోర్‌గౌడ్, గడిల శశికాంత్‌రెడ్డి, బెలిదె శ్రీనివాస్‌గుప్త, అంకం చంద్రకాంత్‌యాదవ్, కట్ట మధుసూధన్‌రెడ్డి, కృష్ణమాచారీ, వెంకట్‌రెడ్డి, నందు తదితరులు పాల్గొన్నారు.



విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీగణేశ్

**హైదరాబాద్, జూన్ 04, ప్రభాతవార్త:** ఉపఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళ వారం కలిశారు. కంటోన్‌మెంట్ నుంచి ఆయన పోటీ చేసి 9,725 ఓట్ల మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో సిఎం నివాసానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా ఆయనను కలవగా, ముఖ్య మంత్రి ఆయనకు శాలువా వేసి సన్మానించి అభినం దనలు తెలిపారు. అంతకు ముందే కంటోన్‌మెంట్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ నుంచి ఎమ్మెల్యేగా నియామక పత్రాన్ని స్వీ కరించారు.



కంటోన్‌మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీగణేశ్‌ను అభినందిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

## రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు రావడం శుభపరిణామం

### -టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్

**చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ఉప ఎన్నికతో పాటు రాష్ట్రంలో 8 లోకసభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనమని టిపిసిసి ఉపాధ్య క్షుడు సంగిశెట్టి జగదీశ్వర్ అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా జరిగిన ఎన్నికల ఫలితాలపై బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ నైతికం గా ఇండియా కూటమి విజయం సాధించిందని అన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు అని, 2024 ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ రాలేదని అన్నారు. దేశ ప్రజలు మోదీని వ్యతిరేకించినట్లు స్పష్టమైందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల సమయంలో బిజెపి ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూడా విజయం వరించిందని, ఈ ఎన్నికల తీర్పు మోదీకి నైతిక ఓట మి అని అన్నారు. ప్రధానంగా రాహుల్‌గాంధీ పోటీచేసిన రెండు స్థా నాల్లో ఆయన గెలిచారన్నారు. రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర, భారత్ న్యాయ్ యాత్ర వల్ల ప్రజల్లో మంచి స్పందిం చిందని, ఈ యాత్రల వల్లనే ఫలితాలు ఈ విధంగా వచ్చాయన్నారు. ఈ యాత్రలకు మోదీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినాప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారన్నారు. రాహుల్‌యాత్రలు కాంగ్రెస్ పార్టీకి మైలేజ్ తెచ్చాయని, బిజెపి ప్రభుత్వం అధికార గర్వంతో ఎన్నో వ్యవస్థలను ధ్వంసం చేసిందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు.

## ఎల్ఐసిలో కౌటికె విఠల్ ఉత్తమ ప్రతిభ

**చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 2023-24 ఆర్థిక సంవ త్సరంలో సిఎల్ఐఎ క్వాలిఫైయర్‌గా దక్షిణభారత దేశంలోనే భారతీ య జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) స్టార్ ప్లాటినం బ్రిగేడ్ అవార్డు సొం తం చేసుకున్న వ్యక్తి కౌటికె విఠల్ అని ఆ సంస్థ సికింద్రాబాద్ డివిజ న్ సీనియర్ డివిజనల్ మేనేజర్‌పశంసించారు. మంగళవారం జరిగిన అభినం దన సభలో అధికారులు ప్రశంసించి సత్కరించారు. రెటింపు ఉత్సాహంతో ముందుముందు ఎల్ఐసి సంస్థలో ఉత్తమప్రతిభ కనబర్చాల న్నారు. ఎల్ఐజి జెండాను రెపరెపలాడే విధంగా డివిజన్ పరిధిలో మాలో ఒకరిగా స్థిరమైన, సానుకూల పనితీరు కనబర్చడం సంతో షంగా ఉందన్నారు.

# బిజెపి సంబురాలు



సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థిగా గెలుపొందిన కిషన్ రెడ్డి విజయోత్సవ వేడుకల్లో పాల్గొని కమలం పువ్వును చూపిస్తున్న దృశ్యం



మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించటంతో కౌంటింగ్ కేంద్రం వద్ద బిజెపి శ్రేణుల సంబరాల దృశ్యం

# భాగ్యనగర్ "బాద్‌షా "

### -హైదరాబాద్ పార్లమెంట్‌పై మళ్ళీ మజ్లిస్ జెండా
### -ఐదోసారి విజయం సాధించిన అసదుద్దీన్ ఓవైసి

**హైదరాబాద్, జూన్ 4,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో వరసగా ఐదోసారి ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసి గెలుపొందారు. బిజెపి అభ్యర్థి మాధవీలత పై 3,38,087 లక్షల మెజార్టీతో విజయం సాధించారు. అమె గట్టి పోటీ ఇచ్చినా హైదరాబాద్ ప్రజలు ఓవైసీకే జైకొట్టారు. ఈనియోజకవర్గం ఏర్పడిన నాటినుంచి ఈస్థానంలో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల మధ్య గట్టిపోటీ ఉండేది. కానీ ఈసారి అందుకు భిన్నంగా ఎంఐఎం బిజెపి మధ్యపోటీ నెలకొంది. అందుకు కారణం బిజెపి అభ్యర్థి మాధవీలత తన ప్రచారంతో హైదరాబాద్ స్థానంపై చర్చలు మొదలయ్యాయి. బిఆర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో ఉన్నా వారు అంతగా ప్రభావం చూపలేకపోయారు. ఈనేపథ్యంలో మజ్లి స్ కంచుకోటను బద్దలుకొట్టి, చరిత్ర తిరగరాస్తుందా అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా నడిచింది.

**1984నుంచి ఎంఐఎం అడ్డా..**

హైదరాబాద్ నియోజకవర్గం 1951లో ఏర్పాటైంది. అప్పటినుంచి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొంద గా..1984 నుంచి ఎంఐఎం గెలుస్తూ వస్తుంది. ఈలోక్‌సభ పరిధిలో మలక్‌పేట్, కార్వాన్, గోషామహాల్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకత్‌పురా, బహదూర్‌పురా అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయన మొదటి సారిగా 2004 ఎన్నికల్లో పోటీ చేసి లక్షమెజార్టీతో గెలుపొందారు. 2009, 2014, 2019, ఎన్నికల్లో పోటీ చేసి ఆయనకు హైదరాబాద్ కంచుకోటగా మారింది. ఐదవసారి కూడా ఆయనే ఎన్నికల పోటీలో నిల్చున్నారు.

**నామమాత్రంగానే కాంగ్రెస్ బిఆర్ఎస్ :**

ఈఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు బరిలో నిలిచినా నామమాత్రంగానే ఉన్నట్లు అనిపించింది. పోటీమాత్రం మజ్లిస్, బిజెపి మధ్యేనెలకొంది. ఆరెండుపార్టీల వ్యూహ, ప్రతివ్యూహాలతో భాగ్యనగర్ రాజకీయాలు వేడెక్కాయి. అసదుద్దీన్ ఒవైసికి ఈసారి మాధవీలత నుంచి బలమైన పోటీ తప్పదని రాజకీయ పరిశీలకులు భావించారు. బిజెపి నేతలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, హిందుత్వ ఎజెండాను బలంగా ప్రజల్లోకి వెళ్లడంతో మజ్లిస్ పార్టీకోటను బద్దలు కొడుతుందా అనే చర్చలు సాగాయి.

**అసెంబ్లీ ఎన్నికల అనుభవంతో ముందే ప్రచారం ..**

అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పోటీని ఎదుర్కొన్న ఎంఐఎం పార్టీ నేతలు ఫలితాలు వెలువడ్డ వెంటనే లోక్‌సభ ప్రచారాన్ని మొదలుపెట్టారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకర్గంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. మరోవైపు ప్రధాని మోదీ మత రాజకీయాలు చేస్తున్నారంటూ విమర్శలు చేస్తూ మైనార్టీల ఓట్లు చీలకకుండా జాగ్రత్త పడ్డారు.ప్రత్యర్థి మాధవీలత ఘాటు విమర్శలను ఎదుర్కొంటూ ప్రచారాన్ని సాగించారు. ఏడు ఎంఐఎం అసెంబ్లీ స్థానాల నుంచి ఎమ్మెల్యేలతో విస్తృతంగా ప్రచారం ఏశారు. దీంతో హైదరాబాద్ తిరిగి ఎంఐఎం గుప్పిట్లోకి వెళ్ళింది. ఇలా ఐదోసారి అసదుద్దీన్ భాగ్యనగర్ బాద్‌షా అయ్యారు.

**పోలైన ఓట్ల వివరాలు ...**

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 22,06,654 మంది ఓటర్లు ఉండగా 46.08 శాతం పోలింగ్ నమోదైంది. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో అసదుద్దీన్ ఓవైసీకి 6,61,987 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి మాధవిలత కు 3,23,894, కాంగ్రెస్ అభ్యర్థి మొహమ్మద్ వలయుల్లా సమీర్‌కు 62, 962ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు 18,641ఓట్లు వచ్చాయి.

# గ్రేటర్‌లో వికసించిన 'కమలం'



సికింద్రాబాద్
విజేత: జి.కిషన్‌రెడ్డి
సమీప ప్రత్యర్థి: దానం నాగేందర్
మెజారిటీ: 48,944



మల్కాజ్‌గిరి
విజేత : ఈటల రాజేందర్
సమీప ప్రత్యర్థి : సునితా మహేందర్‌రెడ్డి
మెజారిటీ : 3,91,475



చేవెళ్ల
విజేత: కొండ విశ్వేశ్వర్‌రెడ్డి
సమీప ప్రత్యర్థి: రంజిత్‌రెడ్డి
మెజార్టీ: 1,79,021



హైదరాబాద్
విజేత: అసదుద్దీన్ ఒవైసీ
సమీప ప్రత్యర్థి: మాదవీలత
మెజార్టీ: 3,38,087

### -సికింద్రాబాద్ నుండి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
### -మల్కాజ్‌గిరి నుండి ఈటల, చేవెళ్లలో విశ్వేశ్వర్‌రెడ్డి
### -పాతనగరం మజ్లిస్‌కే పట్టం
### -హైదరాబాద్ నుండి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
### -ఖాతా తెరవని బిఆర్ఎస్

**హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త**

గ్రేటర్ పరిధిలోని లోక్‌సభ స్థానాల్లో కమలం వికసించింది. పాత నగరం మజ్లిస్‌కే పట్టం దక్కింది. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయదుందుంభి మోగించింది. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుండి మరోసారి ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై 52, 802 ఓట్ల మెజార్టీతో కిషన్‌రెడ్డి విజయం సాధించారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచి సీనియర్ నేత ఈటల రాజేందర్ భారీ మెజార్టీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి సునితా మహేందర్‌రెడ్డిపై 3.91లక్షలు మెజార్టీతో గెలిపొందారు. చేవెళ్ల నుండి విశ్వేశ్వర్‌రెడ్డి విజ యం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిపై 1.లక్ష79 వేల మెజార్టీతో గెలుపొందారు. ఇక హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుం చి ఐదవ సారి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఆయన బిజెపి అభ్యర్థి మాధవీలతపై 3.38 లక్షల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.

**తృతీయ స్థానంలో బిఆర్ఎస్..**

డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 16 అసెంబ్లీ నియోజకవర్గాలు బీఆర్ఎస్ గెలిచినప్పటికీ లోక్‌సభ స్థానాల్లో గెలవకపోవడం ఆపార్టీని మరోసారి అంతర్మథనంలోనికి నెట్టింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత అపజయాన్ని సమీక్షించుకున్న బిఆర్ఎస్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన కొద్దిరోజుల ముందు నుంచి మాత్రమే ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభించింది. ఎన్నికల్లో తమ లోపాలను సమీక్షించుకోవడం కంటే అధికార పార్టీని దుమ్మెత్తిపోసుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవడంతో ఆ ప్రభావం ఎన్నికల్లో కనిపించింది. పోటీ చేసిన ప్రతిచోటా కూడా బిఆర్ఎస్ కనీస స్థాయిలోకూడా నిలవలేకపోయింది.గ్రేటర్ పరిధిలోని సికింద్రాబాద్,, చేవెళ్ల, మల్కాజ్‌గిరి స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించగా తమ సమీప ప్రత్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థులు నిలవగా, బీఆర్ఎస్ అభ్యర్థులు తృతీయ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సికింద్రాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ విజయం సాధిస్తారని మొదటి నుంచి ఆపార్టీ గట్టి నమ్మకంతో ఉండగా..ఇక్కడ కూడా బిజెపికి కనీస స్థాయిలో కూడా పోటీ ఇవ్వలేకపోవడం ఆపార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం అధిక్యం దరిదాపుల్లోకి కూడా బిఆర్ఎస్‌కు చెందిన నేతలు రాకపోవడం గమనార్హం. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్-బిజెపి మధ్య పోటీ నెలకొంది.కాగా,కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటినుంచే కాకుండా ఎన్నికలకు ముందు నుంచే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి క్యూకట్టారు. ఈ వలసలను అరికట్టడంలో నాయకత్వం విఫలం అయిందనే చెప్పాలి. ఎన్నికల సమయంలో అయినా కొంతమేర పార్టీని పటిష్టం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలని భావించినా ఆప్రభావం ఎక్కడా పోలింగ్‌లో కనిపించలేదు. దీనికితోడు ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో పూర్తిగా విఫలం అయింది. గత ఎన్నికల సమయంలో అభ్యర్థులు విశృంఖలంగా వ్యయం చేసారు. ఆపరిస్థితి ఇపుడు బిఆర్ఎస్‌లో కనిపించలేదు. పార్లమెంటు ఎన్నికలే కదా అన్నట్లుగా మౌనంగా ఉండిపోయారు. దీనికితోడు పోటీచేసిన అభ్యర్థులు కూడా అధినేత మాటను కాదనలేక పోటీలో నిలుచున్నట్లుగానే కనిపించింది. ఇదిలా ఉంటే ఇపుడు గ్రేటర్‌పరిధిలో భారతీయ జనతాపార్టీ మెరుగుపడుతోంది.

**జంప్‌చేసిన నేతలకు కాంగ్రెస్ టికెట్లు..**

బిఆర్ఎస్‌లో ఓ వెలుగు వెలిగి తీరా లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నికల బరిలోకి దిగిన నేతలకు ఓటర్లు బ్రేకులు వేశారు. సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, మల్కాజ్‌గిరి నుంచి సునితా మహేందర్‌రెడ్డి, చేవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డిలు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమి చెందారు. వీరంతా బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిననేతలు కావడం గమనార్హం. కాగా,ఖైరతాబాద్ అసెంబ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, సికింద్రాబాద్ లోక్‌సభ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో నిలబెట్టినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయారు.అయితే ఈ స్థానంలో పాటు మల్కాజ్‌గిరి, చేవెళ్ల పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. బిఆర్ఎస్ నుంచి దిగుమతి తీసుకొని పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో నిలబెట్టి గెలుపుకోసం కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నాలు చేసినా అంతర్గత కుమ్ములాటలే అభ్యర్థి విజయానికి బ్రేకులు వేసినట్లుగా తెలుస్తోంది. మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో ఏకంగా రెండులక్షల పైచిలుకు మెజార్టీతో బిజెపి అభ్యర్థి గెలిచారంటే కాంగ్రెస్ పార్టీకేడర్ అభ్యర్థిపట్ల విముఖంగా ఉన్నారనే తెలుస్తోంది. వీటికితోడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ప్రధానమైన సామాజిక భద్రతా పింఛన్ల అమలు కాకపోవడం, 200 యూనిట్ల ఉచిత కరెంటు మెజార్టీ భాగం ఇప్పటికీ అమలుకాకపోవడం కూడా కొన్ని ప్రాంతాల ఓటర్లలో బలంగా నాటుకుపోయింది. ఈ ప్రభావం ఎన్నికల్లో చూపించినట్లు స్పష్టం అవుతోంది. భారతీయ జనతాపార్టీ విజయానికి ప్రధానంగా ప్రధాని మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షాలు ఎక్కువగా ఫోకస్ పెట్టి తెలంగాణలో పాగావేయాలన్న ధృఢసంకల్పమే పార్టీ విజయానికి దోహదం చేసిందని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్ పరిధిలోని స్థానాల్లో బ్రేకులు పడటానికి పార్టీ కేడర్ బలహీనపడటం, బిఆర్ఎస్ కేడర్‌లో ఉన్న అసంతృప్తి, నిరాశను సొమ్ముచేసుకోలేకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.ఇక హైదరాబాద్ నియోజకవర్గం అంటేనే మజ్లిస్ పార్టీకి పెట్టని కోట. అదే పట్టు ఇప్పటికీ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కొనసాగించారు. హైదరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కూడా ఆయనకు మెజార్టీ ఓట్లు సాధించారు. తన తండ్రి హయాం నాటి మజ్లిస్ ప్రాభవాన్ని ఇప్పటికీ ఆయన కొనసాగిస్తున్నట్లు ఈ ఎన్నికలు స్పష్టంచేశాయి.

# నగరంలో మరో ఏమరుపాటు చోరీ

**హైదరాబాద్, జూన్ 04, ప్రభాతవార్త:** టైరు పంచరైందని చెప్పి కారులో వెళ్తున్న ఒక రైతు నుంచి ఇద్దరు తోడు దొంగలు లక్షల రూపాయల నగదు కాజేసిన ఘటన తాజాగా ఎల్‌బీ నగర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. తన బంగారాన్ని బ్యాంకులో కుదవ పెట్టి డబ్బు తీస్కెళ్తున్న రైతు దృష్టిని కారు టైర్ పంచర్ పేరుతో మరలించి, అతడి వద్దనున్న రూ.14.75 లక్షల నగదుని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. వివరాల్లోకి వెళ్తే, రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు ఎలగొండ మల్లారెడ్డి(42) వ్యవసాయ పెట్టుబడికి, కుటుంబ అవసరాలకు 22 తులాల బంగారు నగలను హైదరాబాద్ లోవనస్థలిపురం ప్రాంతంలోని బ్యాంకాఫ్ బరోడాలో సోమవారం తాకట్టు



పెట్టి డబ్బు తీసుకున్నాడు. తన కారులో తిరుగు ప్రయాణమవు తుండగా, అప్పటికే మాటు వేసి ఉన్న ఇద్దరు తోడు దొంగలు ద్విచక్రవాహనంపై వెంబడిస్తూ, ఎన్‌జీఓ కాలనీ ప్రాంతంలో కారు టైర్ పంచరయిందంటూ మల్లారెడ్డికి చెప్పారు. దాంతో అతడు సమీపంలోని పంచర్ షాపుకు వెళ్తుండగా వెంబడించారు. అక్కడ కారు దిగి పంచర్ చెక్ చేయిస్తున్న మల్లారెడ్డిని ఒక దుండుగడు మాటల్లో పెట్టగా, మరో వ్యక్తి కారులోని డబ్బుల బ్యాగుని గుట్టు చప్పుడు కాకుండా తీసేశాడు. తక్షణమే ఆ ఇద్దరూ అక్కడి నుంచి జారుకున్నారు. ఇది గమనించని బాధితుడు కొద్ది నిమిషాల తరువాత కారులో డబ్బుల బ్యాగు లేదని గుర్తించాడు. వెంటనే తేరుకుని ఎల్బీ నగర్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేర కు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా ఇది ఏమరుపాటు దొంగల ముఠా పనేనని గుర్తించారు. పక్కా ప్లాన్ ప్రకారమే రెక్కీ వేసి దొంగతనానికి పాల్పడినట్లు అనుమానించారు. బాధితుడి నుంచి ఫిర్యాదు అందు కున్న అనంతరం, ఎల్‌బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, ఏసీపీ కాశీరెడ్డి చోరీ జరిగిన స్థలాన్ని, అతడి కారులో బ్యాగు తస్కరించిన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితులని పట్టుకో వడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని నియమిం చగా, సీసీ కెమేరా ఫుటేజ్‌తో పాటు ఇతర ఆధారాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

## అనారోగ్యంతో ఎర్రగడ్డ కార్పొరేటర్ మృతి

**యూసుఫ్‌గూడ, జూన్ 04, ప్రభాతవార్త :** జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ ఏఐఎమ్ఐఎమ్ కార్పొరేటర్ షాహిన్ బేగం మంగళవారం ఉదయం మరణించింది. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షాహిన్ బేగంను ఏఐజి ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా మంగళవారం మృతిచెందారు.గతంలో రెండు సార్లు ఈమె భర్త మహ్మద్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీనుంచి కార్పొరేటర్‌గా గెలుపొంది ఎర్రగడ్డ డివిజన్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.అతను కూడా ఆరునెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.షాహిన్‌బేగం ఏఐఎమ్ఐఎమ్ పార్టీ నుంచి రెండు సార్లు కార్పొరేటర్‌గా గెలుపొంది ప్రస్తుతం ఎర్రగడ్డ కార్పొరేటర్‌గా ఉన్న ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె లేని లోటు పార్టీకి తీరని లోటు అని పలువురు పార్టీ నేతలు ఆమె పార్థవ దేహానికి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కుటుంబ కలహాలతో వియ్యపురాలిపై దాడి

### -సుత్తితో తలపై మోది దారుణ హత్య

**సరూర్‌నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** కూతురినిచ్చిన కుటుంబంతో ఉన్న కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి వియ్యపురాలిని దారుణంగా హత్య చేశాడు. కూతురును చూడడానికి వచ్చి వియ్యపురాలి తలపై సుత్తితో దాడి చేసి కడతేర్చాడు. ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మహేశ్వరం మండలం కెసి తాండాకు చెందిన జఠావత్ ప్రభు (45) రెండేళ్ళ క్రితం తన కూతురిని అల్మాస్‌గూడ వినాయక హిల్స్‌లో నివస్తున్న కొర్ర జయరాంతో వివాహం జరిపించాడు. అయితే అప్పటి నుండి అల్లుడి కుటుంబంతో ప్రభుకు విభేదాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా మంగళవారం మధ్యాహ్నం తన భార్య శాంతితో కలిసి కూతురును చూడానికి వచ్చారు. ఆ సమయంలో అల్లుడి తల్లి అయిన వియ్యపురాలు కొర్ర లలితతో గొడవ జరిగింది. దీంతో కోపం పట్టలేని ప్రభు ఆమెను తోసివేయగా కింద పడింది. అనంతరం ఆమెపై సుత్తితో దాడి చేసి తలపై మోదాడు. దీంతో లలిత అక్కడికక్కడే మృతి చెందింది. హత్య సమాచారం అందుకున్న మీర్‌పేట్ ఇన్స్



హతురాలి మృతదేహం వద్ద ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

పెక్టర్ కాశీ విశ్వనాథ్ సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి చేరుకొని క్లూస్ టీంతో దరా ్యప్తు ప్రారంభించారు.

# ఆంధ్రాలో అవినీతి అరాచక పాలన ముగిసింది


### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి, అరాచక పాలన ముగిసిందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా వ్యాఖ్యానించారు. మంగళవారం జరిగిన ఎన్నికల ఫలితాలలో ఏపీలో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టీడీపీ నగర కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలు తాము ఊహించినట్లుగానే వచ్చాయని, వైసీపీ గూండాలను ఎదిరించి, చంద్రబాబునాయుడికి ప్రజలు మద్దతుగా నిలిచారని అన్నారు. చంద్రబాబునాయుడి నాయకత్వంపై ఆంధ్రా ప్రజలు నమ్మకం ఉంచినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా టీడీపీ బలం పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పరశురాం, ఎస్.ప్రకాష్, యాదగిరిరావు, విజయ్, మేడిపల్లి



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

శ్యాం, గండికోట విజయ్‌కుమార్, అనూప్ బుగాడి, శ్రీనావాస్, వెంకటస్వామి, డి.చంద్రమోహన్, జోగిందర్‌సింగ్, సి.హెచ్.ప్రదీప్, వంశీకృష్ణ, గౌరీశంకర్, షేక్‌బాబు, యాదవ్, జి.ఎం.రమేష్, సురేందర్‌సింగ్, భవాని శ్రీనివాస్, శర్మ, రామారావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.



నవీన్‌రెడ్డి సన్మానిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని సన్మానించిన సిఎల్ శ్రీనివాస్‌యాదవ్

**తలకొండపల్లి, 4 జూన్ ప్రభాతవార్త** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలుపొందిన నవీన్‌రెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ జడ్పి కోఆప్షన్ మూజీబూర్ రహేమాన్ నాయకులు దస్తగిరి శ్రీరామ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ కల్యాణం



శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

**తలకొండపల్లి, 4 జూన్ ప్రభాతవార్త** తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామంలో రజక కులస్తులు ఎల్లమ్మ కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్‌ను సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య గిరి శతాక్షి శ్రీను శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిగా డికె అరుణ గెలుపు పట్ల హర్షం

**నందిగామ, 4 జూన్ ప్రభాతవార్త** మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందిన బిజెపి అభ్యర్థి డికె అరుణ గెలుపుపట్ల పలువురు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నువ్వా నేనా అనే రీతిలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో బిజెపి అభ్యర్థి డికె అరుణ గెలుపు పట్ల నందిగామ మండల బిజెపి గిరిజ మోర్చా అధ్యక్షుడు హేమంత్ నాయక్ బిజెపి నేత మెగావత్ పాండు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

## గౌడుల అభ్యున్నతికి కృషి : వెంకటేశ్‌గౌడ్



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

**షాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** గౌడులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా గౌడ సంఘం ఎప్పుడు కృషి చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామానికి కళాల్ కిష్టప్పగౌడ్(66) అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఆయన కుటుంబ సభ్యులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. గౌడ పొదుపు సంఘం అధ్యక్షుడు శివలింగంగౌడ్, సభ్యులతో కలిసి మృతు నికుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. సంఘం తరపున కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మండల పరిధిలోని గౌడ కులస్తులందరూ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. నాయకులు గజేంద్రగౌడ్, ఆశోక్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, గణేష్‌గౌడ్, సాయిగౌడ్, నర్సింలుగౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## కల్వర్టుపై ఆర్టిసి బస్సు బోల్తా..

### బస్సులో ప్రయాణికులు సురక్షితం ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



కోట్‌పల్లి మండలం లింగంపల్లి చౌరస్తా వద్ద బోల్తా పడిన వికారాబాద డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు

**కోట్‌పల్లి, జూన్ 04 ప్రభాతవార్త;** వికారాబాద్ డీపోకు చెందిన ఆర్టీసీ బస్సు బైకును డికొని లింగంపల్లి చౌరస్తా వద్ద బోల్తా పడిన సంఘటన కోట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం నాడు సాయంత్రం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ధారూర్ మండలం కుక్కింద గ్రామానికి చెందిన కొనేటి అంజయ్య వయస్సు (45) రాంపూర్ వైపు నుంచి కోట్‌పల్లి వస్తుండగా వికారాబాద్ డీపోకు చెందిన ఆర్టీసీ బస్సు కోట్‌పల్లి నుంచి వికారాబాద్ వెళ్ళుతున్న క్రమంలో లింగంపల్లి చౌరస్తా వద్ద బైక్‌పై వస్తున్న అంజయ్య బస్సుకు ఎదురుగా రావడంతో అతని తప్పించ బోయి పక్కనే ఉన్న కల్వార్టు డీకోని బస్సు బోల్తా పడింది. బస్సు ఉన్న ప్రయాణీకులు సూమారు 42, మంది ఉన్నారు. బస్సులో ఉన్నవారికి ఎలాంటి ప్రమాధం జరగలేదని అందరు సురక్షితంగా ఉన్నారని బైక్‌పై ఉన్న వ్యక్తి మాత్రం బస్సు బలంగా డికోట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అవ్వడంతో వెంటనే వైద్య నిమిత్తం కోసం అంబులెన్స్‌లో తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందడం జరిగిందని కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవంతి పేర్కోన్నారు,

## విద్యుత్ షాక్‌తో పశువుల మృతి

**కొడంగల్, జూన్ 4ప్రభాతవార్త** విద్యుత్ షాక్ తగిలి పశువుల మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతుల కథనం మేరకు..గ్రామంలో గాలివాన బీభత్సంతో కరెంట్ స్థంబాలు విరిగిపడ్డాయి. కరెంటు తీగలు నేలపై పడడంతో విద్యుత్ షాక్ తగిలి రెండు ఆవులు, రెండు గేదెలు మృత్యువాత పడ్డాయని రైతులు వాపోయారు. విద్యుత్ స్థంబాలు విరిగిపడిన విషయమై విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. మృతిచెందిన పశువుల విలువ సుమారు రూ.4లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో సంబురాలు నిర్వహించిన బిజెపి నాయకులు



జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సంబురాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు



కొడంగల్‌లో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు



సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

# బిజెపి నాయకుల సంబరాలు



శామీర్‌పేటలో బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్న దృశ్యం

**మేడ్చల్, జూన్ 4, ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో పాటు కేంద్రంలో ఎండిఏ కూటమి మెజార్టీ సీట్లు సాధించినందుకు గాను మేడ్చల్ మండలంకలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలు, వివిద గ్రామాల్లో బిజెపి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి పటాకులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. రాష్ట్రంలో ప్రజల మద్దతుతో ఎనిమిది సీట్లను బిజెపి గెలుచుకోవడం గొప్ప విజయమని పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా అద్యక్షుడు విక్రంరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి, హంసరాణి, మాజీ జడ్పిటిసి శైలజ, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జగన్ గౌడ్, లక్ష్మారెడ్డి, ప్రేమ్ దాస్, రవీందర్ గౌడ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 04 ,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో మంగళవారం బీజేపి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. తమ పార్టీ అభ్యర్థి డికె అరుణ మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలో విజయకేతనం ఎగరవేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. బిజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య, బీజెపి రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు, కోనేరు శ్రీనివాస్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో ..

**కొడంగల్, జూన్ 4ప్రభాతవార్త** మహబుబ్‌నగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి డికె.అరుణ విజయం విజయం సాధించారు. రాష్ట్రంలో అత్యంత ఉత్కంఠ రేకిత్తించిన పోరులో కాంగ్రేస్, బీజేపీ నువ్వా నేనా అనే తీరులో పార్లమెంట్ స్థానంలో ఎట్టకేలకు కమలం పార్టీనే విజయం వరించింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వంత జిల్లా కావడంతో ఈ స్థానంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రతి రౌండులోను హోరాహోరిగా బోటాబోటి మెజార్టీతో పెరుగుతు తగ్గుతూ వచ్చింది. 21 రౌండ్లలోను ఓట్లను లెక్కించారు. ఈవీఎం ఓట్లను లెక్కించగా కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి డికె.అరుణ 3636 ఓట్ల ఆధిత్యంతో విజయం సాధించారు. పోస్టల్ బ్యాలెట్‌లోనూ డికె.అరుణకు 4వేలకు పైగా ఓట్లు వచ్చాయి. వాటిని లెక్కిస్తే సుమారు 7వేలకు పైగా మెజార్టీ వచ్చే అవకాశం ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీకి 84414 ఓట్లు రాగా బీజేపీకి 62560 ఓట్లు బీఆర్‌ఎస్‌కు 15958 ఓట్లు వచ్చాయి. కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీకి 21854 ఓట్ల మెజార్టీ వచ్చింది. మహబుబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థి డికె.అరుణకు మహబుబ్‌నగర్, మక్తల్, నారాయణపేట్, దేవర్‌కద్ర అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెజార్టీ వచ్చింది. కాంగ్రేస్ పార్టీకి కొడంగల్, జడ్చర్ల, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకర్గాల్లో మెజార్టీ వచ్చింది. రేవంత్‌రెడ్డికి అసెంబ్లీ ఎన్నికల్లో 33 వేల మెజార్టీ వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి 21854 వేల మెజార్టీ వచ్చింది.



కొడంగల్‌లో బీజేపీ సంబరాలు

మహబుబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డికె.అరుణ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు మంగళవారం కొడంగల్‌లో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు పున్నం చంద్‌లాహోటి, న్యాయవాది బస్వరాజ్, సర్వేష్, కరాటే శ్రీనివాస్, బంద్యెప్ప, మురళిధర్‌రెడ్డి, లక్ష్మయ్యగౌడ్, చిన్న, భీములు తదితరులున్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుతో షాబాద్ మండలం సర్దార్‌నగర్ గ్రామంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. నరేంద్రమోడీ నాయకత్వం వర్ధిలాలి అంటూ నినాదాలు చేస్తూ టపాసులు పేల్చారు. ఈకార్యక్రమంలో మన్మర్రి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### పూడూరు మండలంలో..

**పూడూరు, జూన్ 4. ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి దేశానికి మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నరేంద్రమోడితోపాటు రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని చేవెళ్ల నియోజకవర్గం నుండి ఎంపిగా కొండా విశ్వేశ్వరరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో ఆపార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ మాట్లాడుతూ గతంలో దేశాభివృద్ధికోసం పనిచేసిన భారతీయ జనతాపార్టీకే దేశప్రజలు మరోసారి పట్టంకట్టడం అభినందనీయమన్నారు మండల పార్టీ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

### కొందుర్గులో..

**కొందుర్గు, జూన్ 4, (ప్రభాతవార్త) :** లోక్ సభ ఎన్నికల్లో ఏన్‌డీఏ కూటమి విజయం పట్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. మంగళవారం సాయంత్రం పాలమూరు బీజేపీ అభ్యర్థి డికె అరుణ విజయం సాధించినట్లు తెలియగానే బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ముఖ్య కూడలీకి చేరుకొని స్వీట్లు పంచి బాణా సంఆలను కాల్చి మోడీకి, బీజేపీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మేళ తాలాలతో డ్యాన్సులు చేసుకుంటూ అన్ని విధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుకమల లక్ష్మయ్య గౌడ్, ఇసారి సత్యనారాయణ, బోయ శంకర్, శివారెడ్డి, మోద్సు యాదగిరి, పటేల్ ప్రభులింగం, పేరుమళ్ల యాదయ్య, రమేష్, సున్నాల అంజయ్యతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### షాద్‌నగర్‌లో..



షాద్‌నగర్‌లో వేర్వేరుగా సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నేతలు

**షాద్‌నగర్, జూన్ 4, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర లోక్‌సభ స్థానాలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మంగళవారం వెలువడిన ఫలితాల కారణంగా షాద్‌నగర్ నగరంలో వివిధ పార్టీల నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి డికె అరుణమ్మ విజకేతనం ఎగరవేయడంతో ఆ పార్టీ ముఖ్యనాయకులు, కార్య కర్తలు షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలీలో టపాసులు పెల్చి, డప్పువాయిధ్యాలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. మోడీ జిందాబాద్, అరుణమ్మ జిందాబాద్ అంటూ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాల మధ్య ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ, జనసేన పార్టీల కూటమి విజయం సాధించడంతో ఆయా పార్టీల నాయకులు సహితం షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలీలో వేరువేరుగా సంబరాలు జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

### చేవెళ్లలో..

**చేవెళ్ల జూన్ 4, ప్రభాతవార్త** చేవెళ్ల ఎంపిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించడంతో చేవెళ్లలో బిజెపి నాయకులు సంబరాలు చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వ హించారు. గ్రామ స్థాయి కార్యకర్తలు సైతం విజయోత్సవ సంబరాల్లో పాల్గోన్నారు. మోడీ జిందాబాద్... కొండ జిందాబాద్ అంటూ నినాదానాలతో చేవెళ్లలోని ప్రతి విధిలో మారుమోగింది. ప్రధాన రహదారిపై టపాసులు పెల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గత ప్రభుత్వాల వైఫల్యం మూలంగానే బిజెపి అభ్యర్దిని గెలిపించాయంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీలు చేశారు. గ్రామాల్లో అనుహ్యంగా బిజెపి బలపడుతూ వచ్చింది. చేవెళ్లలో ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి భారీ ఎత్తున ర్యాలీ తీశారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజల కోసం పని చేస్తానంటూ బరోసానిచ్చారు.

### శామీర్‌పేట ఉమ్మడి మండలంలో..

**శామీర్‌పేట, జూన్ 4, ప్రభాతవార్త** మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించటంతో బిజెపి శ్రేణులు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం రాత్రి శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో బిజెపి శ్రేణులు మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించటంతో టపాసులు పేల్చి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల్లో బిజెపి శ్రేణులలో ఈటల గెలుపు బిజెపికి మరింత బలం చేకూర్చిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపొందటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పలువురు పేర్కొన్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్‌తో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్, ఆయా మండలాల, మున్సిపాల్టీల బిజెపి అధ్యక్షులు కె.యాదగిరి, ఎన్.శ్రీనివాస్, పి.నర్సింహ్మారెడ్డిల ఆద్వర్యంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శామీర్‌పేటలో బిజెపి నాయకులు వి.సుదర్శన్, డి.మైసయ్య, డి.పవ న్‌గౌడ్, బి.శివ, రమేశ్, కృష్ణ, బాల్‌రాజ్, మురళి, రాములు, సాయి, పలువురు నాయకులు పాల్గొని విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్కెపల్లిలో సంబరాలు జరుపుకుంటున్న నాయకులతో మండల బిజెపి అధ్యక్షుడు రాఘవేందర్ తదితరులు



కొందుర్గులో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు



చేవెళ్ల ఎంపిగా విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ర్యాలీ నిర్వహించిన దృశ్యం



విజయ సంకేతంను చూపిస్తున్న ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

# తలకొండపల్లిలో పుంజుకున్న బిఆర్‌ఎస్

**అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 1638 ఓట్లతో మొదటి స్థానం**

**పార్లమెంట్ ఎన్నికల్లో 2331లతో టిఆర్‌ఎస్ ముందంజలో**

**ఉన్న ప్రవీణ్ గెలువకపోవడంతో నిరాశ**

**తలకొండపల్లి, జూన్ 4, ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి తన సమీప బిజెపి ప్రత్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌పై 79182 ఓట్లతో గెలుపొందారు. తలకొండపల్లి మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీల్లో వేసిన ఓట్ల పరంగా మొత్తం బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి కంటే 2331 ఓట్లు ఎక్కువగా వచ్చినప్పటికీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మల్లురవి 79182 ఓట్లతో గెలుపొందారు. తలకొండపల్లి మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డికి తలకొండపల్లి మండలంలో 1638 ఓట్లు అధికంగా వేశారు. సుమారు ఆరు నెలల సమయంలోనే తలకొండపల్లిలోని ప్రజలు మళ్లీ బిఆర్‌ఎస్ వైపు మళ్లినట్లు రాజకీయ నాయకులు విశ్లేషించుకుంటున్నా రు. గత అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మం డలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున గ్రూప్ తగాదాలు ఉన్న ప్పటికీ అవన్నీ మరిచి కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి 1638 ఓట్లతో బిజెపి ఆచారి కంటే ఎక్కువగా సాధించారు.



ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్ని కల్లో ఎమ్మెల్యే ఎన్నికలకు పనిచేసినంతగా కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాడర్ పార్లమెంటు ఎన్నికలకు పని చేయకపోవడంతోనే బిఆర్‌ఎస్ పార్టీకి 2331 ఓట్ల ఆధిక్యం సాధించినట్లు పలువురు మండల నాయకులు విశ్లేషించుకుంటున్నా రు. అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ముందు తలకొండప ల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బిఆర్‌ఎస్‌లో కలిసినప్పటికీ ఓట్ల పరంగా మండలంలో ఏలాంటి పురోగతి సాధించలేకపోయారని, ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు గట్టి పట్టుదలతో పనిచేసిన మండలంలో 2331 ఓట్ల మెజార్టీ సాధించినట్లు పలువురు అంచనా వేస్తున్నారు. మండంలో దేవుని పడకల్ తలకొండపల్లి చీపునుం తల మెదక్‌పల్లి చెన్నారం ఎడవల్లి చుక్కాపూర్ వెంకట్రావుపేట్ ఆల్రకుంట తండా బల్సులపల్లి చౌదర్పల్లి వీరన్నపల్లి, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో టిఆర్‌ఎస్ పార్టీకి అధికంగా ఓట్లు వచ్చాయి. పడకల్ లింగరావుపల్లి రామకృష్ణాపురం ఖానాపూర్ రాంపూర్ వెంకటాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చిన ప్పటికీ మండలం మొత్తంలో మెజార్టీ కాంగ్రెస్ పార్టీ సాధించలేకపోయింది.

దీంతో టిఆర్‌ఎస్ పార్టీ 2331 ఓట్లు సాధించి తలకొండపల్లి మండలంలో ముందంజలో నిలిచింది. అయినప్పటికీ టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలువకపోవడంతో టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరాశకు గురయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత కష్టపడి పనిచేసి మండలాన్ని కాపాడుకుంటామని తలకొండపల్లి జడ్పిటీసీ ఉప్పల వెంకటేష్ టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, ఎంపిపి తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



అధ్వానంగా తయారైన రోడ్డు

# చినుకు పడితే రోడ్డు బురదమయం

### వర్షం పడితే గుంతల్లో నిలిచి ఉంటున్న నీరు .. తరుచూ ప్రమాదాలు పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**ధారూర్, 4 జూన్ ప్రభాతవార్త** రహదారులు అధ్వానంగా మారాయి. చినుకు పడితే రహదారులు బురదమయంగా మారుతున్నాయి. రోడ్లపై భారీ గుంతలు ఏర్పడి వాన నీటితో అవి కుంటలను తలపిస్తున్నాయి. గుంతలు కోతకు గురైన చోట మరమ్మతులు చేయాల్సి ఉండగా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంలేదు. ధారూర్ మండల పరిధిలోని నాగసన్‌పల్లి గ్రామ సమీపంలో రైల్వే క్రాసింగ్ వద్ద సిసి రోడ్డు వేయాల్సి ఉండగా కంకర వేసే వదిలేశారు. కంకర రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. చిన్నపాటి గుంతలు ఉన్నప్పుడే వాటిని శాశ్వతంగా బాగు చేయకపోవడంతో రోజురోజుకు గుంతలు పెరిగి అధ్వానంగా తయారైంది. వర్షం పడితే ఆ గుంతల్లో నీరు నిలబడడమే కాకుండా రోడ్డుపై కూడా నీరు నిలవడంతో రోడ్డు మీద వెళ్లే వాహన చోదకులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి శాశ్వన మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



రైల్వే బ్రిడ్జి కింద నిలిచి ఉన్న వర్షం నీరు

## డంపింగ్ యార్డును పరిశీలించిన వరంగల్ రీజినల్ డైరెక్టర్



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న షాహెద్ మసూద్

**గజ్వేల్ టౌన్, జూన్ 4 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డును మంగళవారం వరంగల్ రీజినల్ డైరెక్టర్ షాహెద్ మసూద్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యతోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో బయో మైనింగ్ లో జరిగే రీసైక్లింగ్ చేయు పొడి వనరులను, కంపోస్టు ఎరువును పరిశీలించారు. వారివెంట ఏఈఈ కిష్టన్న, సానిటరి ఇన్స్పెక్టర్ శివకుమార్, సంబంధిత కాంట్రాక్టర్, సిబ్బంది ఉన్నారు.

## మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపుతో బిజెపి విజయోత్సవ సంబరాలు

**శామీర్‌పేట, జూన్ 4, (ప్రభాతవార్త)** మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించటంతో ఈటల రాజేందర్ నివాసంకు బిజెపి నాయకులు పలువురు తరలివెళ్లి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. మంగళవారం రాత్రి శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో బిజెపి నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఆ తరువాత సమీప ఈటల రాజేందర్ నివాసంకు వెళ్లి విజయోత్సవ సంబరాలలో పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపు బిజెపి శ్రేణులను సంతోషంలోకి నెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్‌తో పాటు బిజెపినాయకులు సోనారామ్, సుభాష్‌గౌడ్, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి : జనార్ధన్



**పెద్దశంకరంపేట, జూన్ 4 (ప్రభాతవార్త):** మెదక్ జిల్లాలో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న 108/102 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా 108/ 102 ప్రోగ్రాం ఆఫీసర్ జనార్ధన్ అన్నారు. మంగళవారం పెద్ద శంక రంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎక్కడ ప్రమాదం జరిగిన వెంటనే 108 సిబ్బంది స్పందించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతల కోసం 102 వాహనాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. పెద్దశంకరం పేటలో 108 సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ అధికారి మహేష్, పైలెట్ రమేష్, ఏఎంటి సంగమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు దృశ్యం

## హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ లీడ్ !

### ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజక వర్గంలో పార్లమెంట్ ఫలితాలలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు 23,128 లీడ్ అందించి నందుకు ప్రజలకు పొన్నం కృతజ్ఞతలు తెలిపారు. మంగళ వారం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభం కాగా మొదటి రౌండ్ నుండి బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌కి భారీ లీడ్ అందింది. అయితే కరీంనగర్, సిద్దిపేట జిల్లాల వ్యాప్తంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజక వర్గంపైనే అందరి దృష్టి ఉంది. కాగా హుస్నాబాద్ ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్‌లో బిజెపికి 3900 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్‌కు 3893, రెండవ రౌండ్‌లో బిజెపికి 3625, కాంగ్రెస్ 4077, మూడవ రౌండ్‌లో బిజెపి 1913, కాంగ్రెస్ 3624, నాలుగో రౌండ్‌లో బిజెపి 2194 కాంగ్రెస్ 3837, ఐదవ రౌండ్‌లో బిజెపి 1859, కాంగ్రెస్ 2929, ఆరవ రౌండ్‌లో బిజెపి 2351 కాంగ్రెస్ 3423, ఏడవ రౌండ్‌లో బిజెపి 2996 కాంగ్రెస్ 2649, ఎనిమిదవ రౌండ్‌లో బిజెపి 2561, కాంగ్రెస్ 3852, తొమ్మిదవ రౌండ్‌లో బిజెపి 2329 కాంగ్రెస్ 2517, పదవ రౌండ్‌లో బిజెపి 3568, కాంగ్రెస్ 3369, పదకొండవ రౌండ్‌లో బిజెపి 3494, కాంగ్రెస్ 2982, పన్నెండవ రౌండ్‌లో బిజెపి 3093 కాంగ్రెప్ 3548, పదమూడో రౌండ్‌లో బిజెపి 2278 కాంగ్రెస్ 3331, పధ్నాలుగవ రౌండ్‌లో బిజెపి 2669, కాంగ్రెస్ 3138, పదిహేనవ రౌండ్‌లో 3161 బిజెపి, కాంగ్రెస్ 4113, పదహారవ రౌండ్‌లో బిజెపి 1944 కాంగ్రెస్ 4221, పదిహేడవ రౌండ్‌లో బిజెపి 2211 కాంగ్రెస్ 3861, పద్దెనిమిదవ రౌండ్‌లో బిజెపి 2133 కాంగ్రెస్ 3901, పంతొమ్మిదవ రౌండ్‌లో 2721 బిజెపి కాంగ్రెస్ 3846, ఇరవైవ రౌండ్‌లో బిజెపి 1697 కాంగ్రెస్ 4528 ఇరవైఒకటవ రౌండ్‌లో బిజెపి 1700 కాంగ్రెస్ 4109, 22వ రౌండ్‌లో బిజెపి 1573 కాంగ్రెస్ 3253 రాగా మొత్తం పోస్టల్ బ్యాలెట్‌లలో బిజెపికి 6289 కాంగ్రెస్‌కు 2461 ఓట్లతో బిజెపిపై కాంగ్రెస్ అభ్యర్థి హుస్నా బాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 23,128 ఓట్ల మెజారిటీ లభించింది. అయితే ఈ విషయంపై స్పందించిన మంత్రి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా ప్రజలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా హుస్నాబాద్ అంటే ఒక ప్రత్యేకమైన వ్యక్తులుగా గౌరవించేటులా పేరును తీసుకొచ్చి వారి రుణం తీర్చుకుంటానన్నారు. ఈ ఎన్నికలో ప్రజలు అందించిన ధైర్యం తనకు మరింత బలాన్ని చేకూర్చిందని చెప్పారు.

## తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవమే ధ్యేయం

### టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి యాదిలాల్

**ఆమనగల్లు, జూన్4, ప్రభాతవార్త:** పేదల పక్షాన నిలిచే తెలుగుదేశం పార్టీకీ తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పూర్వ వైభవం సంతరించు కుంటుందని టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి టీడీపీ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ సాధించిన అఖండ విజయమే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకోవడానికి దోహదపడుతుందని ఆయన ధీ మా వ్యక్తం చేశారు. గత వైభవం తీసుకురావడమే ధ్యే యంగా ప్రణాళికబద్ధంగా టీడీపీ ముందుకు సాగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ఘన విజయం సాధించడంతో ఆమనగల్లు పట్టణంలో మంగళవారం తెలుగు తమ్ముళ్ళు సంబురాలు జరుపుకున్నారు. వేడుకల్లో అండేకర్ యాదిలాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు. రాజీవ్ చౌరస్తాలో సంబురాలకు తెరలేపి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం భారీగా బాణాసంచా కాల్చి తమ సంతోషం వెళ్లిబుచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పుయాదయ్య, కండె భాస్కర్, ఎంగలి శ్రీధర్, కాలె జగన్, కోట రాములు, గుండ్రాతి కుమార్‌గౌడ్, అవ్వారి కిష్టయ్య, విడియాల రవి, శివయ్యగౌడ్, తోట నరేశ్, తదితరులు ఉన్నారు.

## ఏపిలో టిడిపి విజయంతో శంషాబాద్‌లో సంబరాలు



**శంషాబాద్, జూన్ 4, (ప్రభాతవార్త) :** ఏపి అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అభిమానులు శంషాబాద్‌లో సంబరాలు చేసుకున్నారు. నారా చంద్రబాబునాయుడు నాల్గవ సారి ముఖ్యమంత్రి కాబోతున్నారనే సంతోషంతో ఆయన అభిమానులు శంషాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో, తొండుపల్లి ఉట ్పల్లిలో సంబరా లు చేసుకున్నారు. మిఠాయిలు పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అభిమానులు గుంటి రవి మెరుగు సురేష్ ముది రాజ్ సునీల్‌గౌడ్ జల్లపల్లి శ్రీనివాస్ జంగయ్య తోకల శశియాదవ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**ఆమనగల్లు, జూన్4, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపొందడంపై ఆపార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. సీనియర్ నేతలు వస్పుల జంగయ్య, గుర్రం కేశవుల నేతృత్వంలో భారీగా తరలివచ్చిన అభిమానులు రాజీవ్ చౌరస్తా వద్ద సందడి చేశారు. మల్లురవి గెలుపు ప్రకటన వెలువడిన వెంటనే హస్తం పార్టీ శ్రేణులు సంబురాల్లో మునిగితే లారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టి ఆనం దం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు జం తుక యాదయ్య, గాజుల శ్రీను, పులికంటి మైసయ్య, జయరాంనాయక్, ఖాదర్‌ఖాద్రి, వాటర్‌బాబా, గాజుల కృష్ణయ్య, సాభావట్ శ్రీనునాయక్, పబ్బతి శ్రీను, పురు షోత్తం, కమటం శేఖర్, డి.మహేశ్, పులికంటి చిన్న మైసయ్య, రఫిక్, అయోధ్య, పూసలి వెంకటేశ్ తదితరు లు పాల్గొన్నారు.

# ఉత్కంఠకు తెర

### భారీ బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు



ఎన్నికల అధికారుల నుంచి గెలుపు పత్రాన్ని స్వీకరిస్తున్న మెదక్ బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు



కౌంటింగ్ సరళిని పరిశీలిస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



ఎన్నికల అధికారుల నుంచి గెలుపు పత్రాన్ని స్వీకరిస్తున్న జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌శెట్కార్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 4 ప్రభాతవార్త:**

పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా నిలవడంతో ఓట్ల లెక్కింపులో మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. దీనికి తోడు రెండు నియోజకవర్గాల్లోనూ ఓటింగ్ శాతం పెరగడంతో ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపారనే గత 20 రోజులుగా కొనసాగుతున్న చర్చలకు ముగింపు వచ్చింది. మే 13న జరిగిన పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం భారీ బందోబస్తు నడుమ అధికారులు నిర్వహించారు. నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్‌ఐటీ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నర్సాపూర్, మెదక్, సిద్ధిపేట,దుబ్బాక, గజ్వేల్ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్లను లెక్కించారు. నియోజక వర్గం పరిధిలో 14,315 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు 4,179, బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు 7,440, బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి 1,547 ఓట్లు పోలయ్యాయి. అనంతరం ఈవీఎంలలోని ఓట్లను నియోజక వర్గాలవారీగా ఓట్లు లెక్కింపును ప్రారంభించారు. సిద్ధిపేట, మెదక్ 20 రౌండ్లు, నర్సాపూర్, గజ్వేల్ 22 రౌండ్లు, దుబ్బాక 19 రౌండ్లలో ఓట్లను లెక్కించారు. ఎన్నికల నిర్వహణకు 650 మంది పోలీస్ సిబ్బంది, అధికారులు బందోబస్తులో పాల్గొన్నారు. సివిల్ పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.10 మంది డీఎస్పీలు, 15 మంది సీఐలు, 45 మంది ఎస్ఐలు బందోబస్తులో పాల్గొన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 18,28,210 మంది ఓటర్లు ఉండగా మే 13న జరిగిన ఎన్నికల్లో 13,72,894 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 6,88,854 మంది పరుషులు కాగా, 6,83,975 మంది మహిళలు ఉన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సంగారెడ్డి జిల్లా పరిధిలోగల సంగారెడ్డి,పటాన్‌చెరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును నర్సాపూర్ సమీపంలోని ప్రభుత్వ అల్లూరి సీతారామరాజు గురుకుల పాఠశాలలో నిర్వహించారు.

**పోటాపోటీగా కొనసాగిన మెదక్ పార్లమెంట్ కౌంటింగ్...**

మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో మొదలైనప్పటి నుండి పోటాపోటీగా కొనసాగింది. ప్రధానపార్టీల అభ్యర్థులైన భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిలు రౌండ్ రౌండుకు ఒకరిపై ఒకరు ఆధిక్యత సాధిస్తూ నిలిచారు. మొదటినుంచి భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మధ్య తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ చివరి వరకు భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పోటాపోటీగా నిలిచారు. రౌండ్ల వారీగా వివరాలు పరిశీలిస్తే.. మొదటి రౌండ్‌లో భాజపాకు 20754, కాంగ్రెస్‌కు 19477, బీఆర్‌ఎస్‌కు 22296, రెండవ రౌండ్‌లో భాజపాకు 21267, కాంగ్రెస్‌కు 21622, బీఆర్‌ఎస్‌కు 20445, మూడవ రౌండ్‌లో భాజపాకు 23365, కాంగ్రెస్‌కు 22174, బీఆర్‌ఎస్‌కు 20914, నాలుగవ రౌండ్‌లో భాజాప 19668, కాంగ్రెస్‌కు 19125, బీఆర్‌ఎస్‌కు 22198, ఐదవ రౌండ్‌లో భాజపాకు 21721, కాంగ్రెస్‌కు 19689, బీఆర్‌ఎస్ 21772, ఆరవ రౌండ్‌లో భాజపాకు 25222, కాంగ్రెస్‌కు 18633, బీఆర్‌ఎస్ 18391, ఏడవ రౌండ్‌లో భాజపా 21717, కాంగ్రెస్‌కు 22148, బీఆర్‌ఎస్‌కు 17743, ఎనిమిదవ రౌండ్‌లో భాజపాకు 22262, కాంగ్రెస్‌కు 19323, బీఆర్‌ఎస్‌కు 18110, తొమ్మిదవ రౌండ్‌లో భాజపాకు 24838, కాంగ్రెస్‌కు 19099, బీఆర్‌ఎస్‌కు 16149, పదవ రౌండ్‌లో భాజపాకు 22557, కాంగ్రెస్‌కు 22343, బీఆర్‌ఎస్‌కు 15515, పదకొండవ రౌండ్‌లో భాజపాకు 24686, కాంగ్రెస్‌కు 20885, బీఆర్‌ఎస్‌కు 16710, పన్నెండవ రౌండ్‌లో భాజపాకు 26332, కాంగ్రెస్ 20575, బీఆర్‌ఎస్‌కు 16588, పదమూడవ రౌండ్‌లో భాజపాకు 22872, కాంగ్రెస్‌కు 22053, బీఆర్‌ఎస్‌కు 18830, పద్నాలుగవ రౌండ్‌లో భాజపాకు 21359, కాంగ్రెస్‌కు 21482, బీఆర్‌ఎస్‌కు 19887, పదిహేనవ రౌండ్‌లో భాజపాకు 22526, కాంగ్రెస్‌కు 21866, బీఆర్‌ఎస్‌కు 20516, పదహారవ రౌండ్‌లో భాజపాకు 22065, కాంగ్రెస్‌కు 20807, బీఆర్‌ఎస్‌కు 19525, పదిహేడవ రౌండ్‌లో భాజపాకు 24207, కాంగ్రెస్‌కు 21587, బీఆర్‌ఎస్‌కు 20816, పద్దెనిమిదవ రౌండ్‌లో భాజపాకు 20750, కాంగ్రెస్‌కు 20569, బీఆర్‌ఎస్‌కు 19789, పంతొమ్మిదవ రౌండ్‌లో భాజపాకు 17873, కాంగ్రెస్‌కు 18306, బీఆర్‌ఎస్‌కు 18315 ఓట్లు పోలయ్యాయి. 20, 21, 22వ రౌండ్లు పూర్తయ్యే సరికి భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు 471217 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు 432078 ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి 396790 ఓట్లు రాగా, భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు సమీప కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుపై 39139 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**జహీరాబాద్‌లో ఆది నుంచి హస్తం పైచేయి..**

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కౌంటింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి హస్తం పార్టీ హవా కొనసాగించింది. పార్లమెంట్ పరిధిలో మొత్తం 16,46,410 ఓట్లుఉండగా, 12,24,049 ఓట్లుపోలయ్యాయి. మొదటి రౌండ్ నుంచి 23వ రౌండ్ వరకు సమీప భాజపా అభ్యర్థి బీబీ పాటిల్‌పై కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఆధిక్యత కొనసాగిస్తూనే వచ్చారు.

అదేహవాతో 23 రౌండ్ల ప్రక్రియ పూర్తయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు 5,28,418 ఓట్లు, భాజపా అభ్యర్థి బీబీ పాటిల్‌కు 4,82,230 ఓట్లు, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ 1,72,078 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ సమీప భాజపా అభ్యర్థి బీబీ పాటిల్‌పై 46,188 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.

## సురేశ్ శెట్కార్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

**జహీరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:**

జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్ విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. గీతం యూనివర్సిటీలో కౌంటింగ్ జరుతుండగా నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కేంద్ర వద్దకు చేరుకున్నారు. సురేశ్‌శెట్కార్ 48వేలకు పైగా ఓట్లతో బిజెపి అభ్యర్థి బిబి పాటిల్ పై విజయం సాధించడంతో నాయకుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. కౌంటింగ్ కేంద్రం నుంచి ఎంపిగా విజయం సాధించిన సురేశ్‌కుమార్ శెట్కార్ రాగా నాయకులతో కలిసి సురేశ్‌కుమార్ శెట్కార్ విజయం సంకల్పం చూపుగా నాయకులు, కార్యకర్తలు సురేశ్‌కుమార్ శెట్కార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



కౌంటింగ్ కేంద్రం వద్ద విజయోత్సవ సంకేతాలు చూపుతున్న కంగ్రెస్ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్


## పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ కోటకు బీటలు

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 4 ప్రభాతవార్త:**

సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్, జహీరాబాద్ పార్లమెంట్‌ల పరిధిలోని ప్రజలు అంతుచిక్కని తీర్పును ఇచ్చారు. దేశ వ్యాప్తంగా మోడీ మేనియా కొనసాగుతుందనే క్రమంలో మెదక్, జహీరాబాద్‌లలో కాషాయం జెండా ఎగురుతుందని, ఆది నుంచి బీఆర్‌ఎస్‌కు కంచుకోటగాఉన్న మెదక్ పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అందరూ భావించినపప్పటికీ రాజకీయ విశ్లేషకుల అంచనాలను సైతం తలకిందులు చేస్తూ మెదక్ పార్లమెంట్ పరిధిలో కాషాయం జెండా వైపు, జహీరాబాద్ పార్లమెంట్‌లో హస్తానికి జై కొట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో చతికిలపడ్డ బీఆర్‌ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికలు జీవం పోస్తాయని, అందులోనూ గులాబీ అధిపతి కేసీఆర్ సొంత గడ్డపై విజయం ఖాయమని భావించినప్పటికీ రెండు స్థానాల్లోనూ గులాబీ పార్టీ అభ్యర్థులు మూడవ స్థానంలో నిలవడంతో గులాబీ కంచుకోటకు బీటలు వారాయి.


**25 ఏళ్లకు మెదక్ ఖిల్లాపై కాషాయ జెండా..**

పార్లమెంట్ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా మెదక్ ఖిల్లాపై గులాబీ జెండా ఎగురవేస్తూ బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటగా మారింది. ఉద్యమ కాలం నుంచి సమైఖ్య పాలనలోనూ మెదక్ పార్లమెంట్ ప్రజలు గులాబీ పార్టీ వైపు మొగ్గు చూపి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. కానీ ఇటీవల జరిగిన పరిణామాలతో కేసీఆర్ పురిటిగడ్డపై చావుదెబ్బ పడింది. 1998 వరకు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న మెదక్ 1999లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అభ్యర్థి ఆలె నరేంద్రకు పట్టం కట్టారు. తరువాత తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో 2004 నుంచి 2019 వరకు గులాబీ అభ్యర్థులే విజయం సాధిస్తూ వచ్చారు. 1999 నుండి 2019 వరకు దాదాపు 25 ఏళ్లుగా భాజపా అభ్యర్థులు ఓటమిని చవిచూశారు. కానీ దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న మోడీ మేనియాతో పాటు పురిటిగడ్డపైనే బీఆర్‌ఎస్ పార్టీ చతికిల పడటంతో 25 ఏళ్ల తరువాత మెదక్ ఖిల్లాపై రఘునందన్‌రావు విజయంతో కాషాయం జెండా ఎగిరింది. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో మెదక్ మినహా ఆరు స్థానాల్లోనూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో విఫలం కావడంతో భారస అభ్యర్థి మూడవ స్థానానికి పరిమితమయ్యారు. దీంతో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు 39,139 ఓట్లతో విజయం సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు రెండవ స్థానానికి పరిమితమయ్యారు.



**జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ హవా..**

సార్వత్రిక ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా మోడీ మేనియా కొనసాగుతున్న క్రమంలో తాజా, మాజీ ఎంపీ బీబీ పాటిల్ భాజపా అభ్యర్థిగా జహీరాబాద్ బరిలో నిలవగా, కాంగ్రెస్ అభ్యర్థిగా సురేష్ షెట్కార్, బీఆర్ ఎస్ అభ్యర్థిగా గాలి అనిల్‌కుమార్ పోటీలో ఉన్న విషయం విదితమే. గత రెండు పర్యాయాల వరకు జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ హవానే కొనసాగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టి బీఆర్‌ఎస్ పాగా వేసింది.వరుసగా రెండు పర్యాయాలు భారసా అభ్యర్థి విజయం సాధించి జహీరాబాద్‌ను గులాబీ అడ్డగా మార్చుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత బీఆర్‌ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోవడంతో పాటు ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయిందని తాజా మాజీ ఎంపీ బీబీపాటిల్ భాజపాలో చేరారు. అంతేకాకుండా భాజపా అభ్యర్థిగా బరిలోనిలిచారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మోడీ మేనియాతో పాటు రెండు పర్యాయాలుగా ఎంపీగా చేసిన సేవలతో తనను విజయం వరిస్తుందని భావించినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌పై 46,188 ఓట్ల తేడాతో ఓటమిని చవిచూశారు. దీంతో తిరిగి జహీరాబాద్ గడ్డపై హస్తం హవా కొనసాగింది. భాజపా అభ్యర్థి బీబీ పాటిల్ ఇటీవల పార్టీ మారడమే కాకుండా భారసా అభ్యర్థిగా పోటీ చేసిన గాలి అనిల్‌కుమార్ అంతగా ప్రభావం చూపకపోవడంతో కాంగ్రెస్ విజయం సునాయాసమైంది. దీంతో రెండు నియోజకవర్గాల్లోనూ ప్రజలు ఊహించని తీర్పు నిస్తూ భారసా కోటను బద్దలు కొట్టారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



### గులాబీ కంచుకోటలో

## బిఆర్‌ఎస్‌కు షాక్ ఇచ్చిన ఓటర్లు

### హరీష్‌రావు ఇలాకాలో కేవలం 2,678 మెజార్టీ మాత్రమే

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

గులాబీ కంచుకోటలో బిఆర్‌ఎస్‌కు అనుహ్యంగా ఈ సారి జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు కంచుకోటలో బిఆర్‌ఎస్‌కు కేవలం 2678 మెజార్టీ మాత్రమే లభించింది. అలాగే మాజీ సిఎం కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో సైతం బిఆర్‌ఎస్‌కు కేవలం 19,898 మెజార్టీ రాగా, దుబ్బాకలో బిఆర్‌ఎస్‌కు కేవలం 15841 మెజార్టీ లభించింది. గతంతో పోల్చుకుంటే ఈసారి జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ ఎస్‌కు ఓటర్లు అందనంత దూరంగా ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావుకు 83 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీని అందించగా పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు కేవలం 2678 మెజార్టీ మాత్రమే వచ్చింది.గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌కు 45031 మెజార్టీ రాగా పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థికి 19893 ఓట్ల మెజార్టీని అందించారు. దుబ్బాకలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు 53513 మెజార్టీ రాగా ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు కేవలం 15841 మెజార్టీ అందించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు మూడు నియోజకవర్గాలల్లో 1,83,772 మెజార్టీ అందించగా ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలో బిఆర్‌ఎస్‌కు కేవలం 34,412 మెజార్టీ మాత్రమే దక్కింది. గతంతో పోల్చుకుంటే 1,45,360 ఓట్ల మెజార్టీ తగ్గింది. మొత్తం మీద గులాబీ కంచుకోటలో బిఆర్‌ఎస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు ఉహించని రీతలో షాక్ ఇచ్చారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**చిన్నశంకరంపేట, జూన్ 4,ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలపరిధి గవ్వలపల్లిలో మంగళ వారం చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం... గవ్వలపల్లి గ్రామానికి చెందిన భూపాల పవన్‌కళ్యాణ్(19) బ్యాండ్ కొడుతూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. తండ్రి నర్సింలు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ నడుపుతున్నాడు. కొంత కాలంగా పనిదొరకకపోవడంతో మద్యానికి బానిసైన పవన్‌కళ్యాణ్ గత నెల మే 11న పురుగుల మందు తాగి ఇంటిముందు అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. ఇది గమనించిన తల్లి నర్సమ్మ, కుటుంబసభ్యులు అతడిని భాగ్యనరగంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మంగళవారం చికిత్సపొందుతూ పవన్‌కళ్యాణ్ మృతిచెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.